ఉపాధి హామీ పనులు వేగవంతం చేయాలి

శామీర్‌పేట, ఏప్రిల్ 27: గ్రామాల్లో ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలని డీఆర్‌డీవో సాంబశివరావు సూచించారు. శామీర్‌పేట ఎంపీడీవో కార్యాలయంలో శనివారం పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీఆర్‌డీవో మాట్లాడుతూ ప్రతి గ్రామంలో 50 మందికి తగ్గకుండా కూలీలతో పనులు చేయించాలన్నారు. రోజువారి కూలీ రూ.300లకు పెంచడంతో పాటు పని చేసే ప్రాంతంలో కూలీలకు వసతులు కల్పించాలన్నారు. మొక్కలు నాటేందుకు స్థలాలు ఎంపిక చేసుకోవడంతో పాటు గతంలో నాటిని మొక్కలను కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీఈవో దిలీప్‌కుమార్, ఎంపీవో నందకిశోర్, ఈసీ సూర్య, టీఏలు రామస్వామి, మహాదాస్, పంచాయతీ కార్యదర్శులు, బిల్ కలెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఐదు శాతం రాయితీకి మూడు రోజులే గడువు

మేడ్చల్ కలెక్టరేట్, ఏప్రిల్ 27: ఆస్తిపన్నులో ఐదుశాతం రాయితీకి మరో మూడు రోజుల్లో గడువు ముగియనున్నదని, ఐదుశాతం రాయితీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నాగారం మున్సిపల్ కమిషనర్ రాజేందర్‌కుమార్ సూచించారు.శనివారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి తన ఇంటి పన్నును ఐదుశాతం రాయితీతో చెల్లించారు. ఇంటి పన్నును సకలంలో చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి తోడ్పడాలని, ఆదివారం మున్సిపల్ కార్యాలయంలో కలెక్షన్ కౌంటర్ అందుబాటులో ఉంటుందని కమిషనర్ తెలిపారు.

అంగన్‌వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

కీసర, ఏప్రిల్ 27: అంగన్‌వాడీ కేంద్రంలో అందిస్తున్న సేవలను గర్భిణులు, పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ మేడ్చల్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉదయశ్రీ సూచించారు. కీసరలోని 3-అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం గ్రాడ్యుయేట్స్ డే వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తల్లుల సమక్షంలో పిల్లకు ఆసిస్‌మెంట్ ప్రోగ్రెస్ కార్డులను అందజేశారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ యశోధ, టీచర్ దుర్గ, సరిత, మైసమ్మ, రమాదేవి, శిల్ప, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు జీతాలు చెల్లించాలి

కార్మికుల సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్.శ్రీనివాస్.

శామీర్‌పేట, ఏప్రిల్ 27: గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలను వెంటనే చెలించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ ఉపాధ్యక్షుడు ఎన్.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. అలియాబాద్‌లో శనివారం సీఐటీయూ మండల కమిటీ కార్యాలయంలో పంచాయతీ కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో కార్మికుల పరిస్థితి దారుణంగా తయారైందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.కిష్టప్ప, నాయకులు పాల్గొన్నారు.

రక్తదానం మరొకరికి ప్రాణ దానం

రామంతాపూర్, ఏప్రిల్ 27: హబ్సిగూడ డివిజన్ పరిధిలోని గోఖలేనగర్ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో పీవీ నర్సింహారావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు డాక్టర్ భరత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీశ్ ప్రారంభించారు. 50 మంది యువకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో హరీశ్,సంజయ్ పటేల్,ఎల్లాచారి, సుమన్, సాయికిరణ్,వెంకటేశ్‌గుప్తా,ప్రవీణ్, రమేశ్ నాయక్, భరత్,శివకుమార్, వెంకటేశ్, ట్రస్టు ప్రతినిధులు ప్రసాద్,అనిత,శ్రావణ్ పలువురు పాల్గొన్నారు.

ఉప్పల్ శిల్పారామంలో నృత్య ప్రదర్శనలు

ఉప్పల్, ఏప్రిల్ 27: వారంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఉప్పల్ శిల్పారామంలో శనివారం నృత్యప్రదర్శనలు చేపట్టారు. ఈ సందర్భంగా రసరమ్య తరంగిణి నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది.అదేవిధంగా వినాయకకౌతం, గోవర్ధనగిరిధారి, కళింగ నర్తన, జాలరులు కురియగా, జతిస్వరం, జనుత శబ్దం, కొలువైతివారంగా సాయి, భామాకలాపం, అష్టలక్ష్మి, నవదుర్గలు, తదితర అంశాలలో నృత్య ప్రదర్శనలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్వాతి, శ్లోక, పూర్ణిక, మనవి, వర్ష, లక్ష్య, అక్షయ, సుస్మిత, గాయత్రి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి

- ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం
- పలు చోట్ల పార్టీ జెండా ఆవిష్కరణ
- పాల్గొన్న ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, లక్ష్మారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి రాగిడి, కార్యకర్తలు

టీఎస్ఐఐసీ కాలనీలో జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు



అల్వాల్ చౌరస్తాలో బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను పార్టీ శ్రేణులతో కలిసి ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

నాగారంలో బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవంలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి

పీర్జాదిగూడలో జెండాఆవిష్కరణలో పాల్గొన్న మేయర్ వెంకట్‌రెడ్డి, కార్పొరేషన్ పార్టీ అధ్యక్షుడు రవీందర్, నాయకులు

నాచారంలో జెండావిష్కరణలో పాల్గొన్న కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్

రామంతాపూర్ పబ్లిక్ స్కూల్ వద్ద బీఆర్ఎస్ జెండాను ఎగురవేసిన బీఆర్ఎస్ నాయకులు.

కీసరలో పార్టీ జెండాను శ్రేణులతో కలిసి ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎంపీఅభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి

జెండాను ఎగురవేసిన మాజీ మేయర్ మేకల కావ్య, రాగిడి మౌనికరెడ్డి. కార్పొరేటర్లు

మల్లాపూర్ డివిజన్‌లో కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడితో కలిసి జెండా ఎగుర వేసిన ఎమ్మెల్యే బండారి

మేడ్చల్ కలెక్టరేట్, ఏప్రిల్ 27: ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పుట్టిన పార్టీ బీఆర్ఎస్ అని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. నాగారం మున్సిపాలిటీలో శనివారం బీఆర్ఎస్ 23వ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి చౌరస్తాలో పార్టీ జెండాను మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డితో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ వచ్చిన తరువాత 10 ఏండ్లలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని, ప్రజ సంక్షేమమే లక్ష్యంగా పని చేశారని అన్నారు. అనంతరం ఎన్నికల ప్రచారన్ని నిర్వహించారు. బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు కరపత్రాన్ని అందజేసి కారు గుర్తుకు ఓటు వేసి లక్ష్మారెడిని భారీ మోజార్టీతో గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

- **మల్కాజిగిరి:** బీఆర్ఎస్‌తోనే ప్రజా సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మల్కాజిగిరి, అల్వాల్, నేరేడ్‌మెట్, మౌలాలి, ఈస్ట్‌ఆనంద్‌బాగ్, వినాయక్ నగర్, గౌతంనగర్, వెంకటాపురం, మచ్చ బొల్లారం డివిజన్‌లలో ఎమ్మెల్యే పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపు తథ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ మాజీ చైర్మన్ శ్రీధర్, కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితాకిశోర్, మురుగేష్, మాజీ కార్పొరేటర్లు జగదీశ్‌గౌడ్, ఆకుల నర్సింగరావు, నాయకులు జేఏసీ వెంటకన్న, అంజయ్య, నవీన్, అనిల్ కిశోర్, భాగ్యనందరావు, శైలేందర్, దినేశ్, రమేశ్, పరమేశ్, మల్లేశ్‌గౌడ్, చంద్రశేఖర్, శోభన్ బాబు, శ్రీనివాస్, అమీనుద్దిన్, ప్రభాకర్, ప్రేమ్, లక్ష్మణ్‌యాదవ్, లోకేష్, రాజేందర్, యాదగిరిగౌడ్, సతీష్, వీణ, నందిని, సరిత, సులోచన తదితరులు పాల్గొన్నారు.
- **కీసర:** బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందని ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కీసరలోని పార్టీ కార్యాలయం లో ఎమ్మెల్యే మల్లారెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మల్కాజిగిరి పార్లమెంట్ సెగ్మెంట్‌లో ఉన్న ఏడుగురు ఎమ్మెల్యేల బలంతో ఎంపీ అభ్యర్థి లక్ష్మారెడ్డి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. జిల్లాలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే అత్యధిక అభివృద్ధి పనులు చేశామన్నారు. ఇక్కడి ప్రజలంతా మన బీఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నారన్నారు. లక్ష్మారెడ్డి 2లక్షల మెజార్టీతో గెలుపొందడం ఖాయమన్నారు. కాంగ్రెస్ చేస్తున్న బూటకపు మాటలను నమ్మె స్థితిలో నేడు ప్రజలు లేరన్నారు.కార్యక్రమంలో డాక్టర్ భద్రారెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ వెంకటేశ్, మండల అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటేశ్, నా యకులు వెంకటేశ్, పీఏసీఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, మల్లారెడ్డి, రవికాంత్, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.
- **మల్లాపూర్:** బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ పరిధిలోని కైలాసగిరిలో కార్పొరేటర్ జె. ప్రభుదాస్, పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జెండాను ఆవిష్కరించారు. అనంతరం కార్పొరేటర్ ప్రభుదాస్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి డివిజన్ పరిధిలోని కాలనీల్లో ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమం లో నాయకులు జంపాల్‌రెడ్డి, అశోక్, రాజ్‌కుమార్, నవీన్‌గౌడ్, మల్లేష్‌గౌడ్, సాయికుమార్, శంకర్, అలీమొద్దీన్, ఎల్లయ్య, అహ్మద్‌గోరి, పర్వీణ్, అలివేలు, భారతి, జ్యోతి, స్వరూప, లక్ష్మి, లావణ్య, భవానీ, కొమురమ్మ, తదితరులు పాల్గొన్నారు. మల్లాపూర్ డివిజన్‌లో కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి, పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జెండాను ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం డివిజన్ పరిధిలోని బాబానగర్, శక్తి సాయినగర్ కాలనీల్లో కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రచారం నిర్వహించారు.
- **పీర్జాదిగూడ:**బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సం దర్భంగా పీర్జాదిగూడ కార్పొరేషన్ పార్టీ కార్యాలయం లో మేయర్ జక్కవెంకట్‌రెడ్డి, కార్పొరేషన్ పార్టీ అధ్యక్షుడు రవీందర్‌తో కలిసితెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాల వేసి జెండా ఆవిష్కరించారు.కార్యక్రమంలో కార్పొరేటర్లు, నాయకకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.
- **చర్లపల్లి:** ఎన్నికల్లో ఉప్పల్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్‌కు అత్యధిక మెజార్టీ అందించేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఏఎస్ రావునగర్ డివిజన్ పరిధిలోని కమలానగర్, టీఎస్ఐఐసీ కాలనీలలో బీఆర్ఎస్ అవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎంపీ అభ్యర్థి లక్ష్మారెడ్డి, నాయకుడు సోమశేఖర్‌రెడ్డి, కార్పొరేటర్ శిరీషాసోమశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ రామారావు, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్ష, కార్యదర్శులు మహిపాల్‌రెడ్డి, కుమార్‌స్వామితో కలిసి ఎమ్మెల్యే పార్టీ జెండాను ఆవిష్కరణ చేసిన అనంతరం అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు.కార్యక్రమంలో నాయకులు బాల్‌రాజు, మణెమ్మ, మురళిపంతులు, రమేశ్‌చారి, రహీం,శోభారాణి, శిరీషారెడ్డి, దుర్గా, సత్తెమ్మ, మణెమ్మ, రాజు, యాకయ్య, రాజిరెడ్డి, హరినాథ్‌రెడ్డి, అనంద్‌చారి, గిరి, మొగులయ్య, శంకరయ్య, యాదగిరి, శ్రీను, నర్సింహ,భాస్కర్, శ్రీనివాస్, భూపతిరెడ్డి, సరిత, పద్మ, రేణుక, భాష, సత్యనారాయణగౌడ్, రాజు, తిరుమల, సాంబశివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.
- **కాప్రా:** బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాప్రా పరిధి సాయిబాబానగర్, న్యూ ఇందిరానగర్ బీఆర్ఎస్ నాయకుడు నవీన్‌గౌడ్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.కార్యక్రమం లో మహిళలు,నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.
- **జవహర్‌నగర్:**బీఆర్ఎస్ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో మాజీ మేయర్ కావ్య ఆధ్వర్యంలో జెండా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రాగిడి మౌనికరెడ్డి, కార్పొరేటర్లు శ్రీవాణిశ్రీనివాస్‌రెడ్డి, సంగీతారాజశేఖర్,సతీష్,ఉద్యమకారులుసుధాకర్‌చారి ఉన్నారు.

ప్రచారం ఉధృతం..స్పందన అపూర్వం

- ఇంటింటికి వెళ్లి ఓటు అభ్యర్థిస్తున్న శ్రేణులు
- కాలనీల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్న ఎంపీ అభ్యర్థి రాగిడి
- గెలిపిస్తే.. అభివృద్ధి చేస్తా: లక్ష్మారెడ్డి
- పాల్గొంటున్న ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి ,మల్లారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి

కాప్రాడి విజన్‌లో బీఆర్ఎస్ ప్రచారం



ఏఎస్‌రావునగర్ డివిజన్ కమలానగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శిలిషాసోమశేఖర్‌రెడ్డి తదితరులు

కీసరలో పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

అల్వాల్ డివిజన్ వెస్ట్ వెంకటాపురంలో ఇంటింటికి ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి



మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ జె. ప్రభుదాస్

చిలుకానగర్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్

రామంతాపూర్ వివేక్‌నగర్‌లో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు.

పీర్జాదిగూడలో ఓటు అభ్యర్థిస్తున్న మేయర్ వెంకట్‌రెడ్డి

మల్లాపూర్ డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి

ఇందిరానగర్ కాలనీల్లో పార్టీ శ్రేణులు ఇంటింటికీ తిరిగి ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నవీన్‌గౌడ్, బద్రుద్దీన్, గిల్బర్ట్, వెకంటేష్, చందు, ఎండీ గౌస్,పాండు, వెంకటేశ్, ఇంద్రయ్య, సరోజ, పార్టీ నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు

- **మేడ్చల్ రూరల్:** బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరుతూ మండలంలోని గౌడవెల్లి గ్రామంలో నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.కార్యక్రమంలో అభ్యర్థి రాగిడి సతీమణి రజినీ లక్ష్మారెడ్డి, ఎంపీపీ రజితా రాజమల్లారెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటేశ్ ముదిరాజ్, పీఏసీఎస్ చైర్మన్ రణదీప్ రెడ్డి, మాజీ ఎంపీపీ పద్మా జగన్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, ప్రధాన కార్యదర్శి దర్శన్, నాయకులు జగన్‌రెడ్డి, శ్రీనివాస్ రాజు, శ్రీనివాస్‌రెడ్డి, రాజమల్లారెడ్డి, రఘుపతిరెడ్డి, సదానంద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్‌రావునగర్ డివిజన్ కమలానగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శిలిషాసోమశేఖర్‌రెడ్డి తదితరులు

రెడ్డి, శంకర్, పవన్,జహీంగర్,ఎం. శ్రీనివాస్.దయాకర్‌రెడ్డి,ధనంజయ్‌గౌడ్,రవి, సాగర్,టోని, ఆపిల్,రామచంద్రాచారి,గోపిచారి,సంధ్య,జానకి,రాధమ్మ,కుర్నలక్ష్మి,మంజుల, విజయలక్ష్మి,భాగ్య,సబితా పాల్గొన్నారు.

- **పీర్జాదిగూడ:** బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలపు కోసం మేయర్ జక్క వెంకట్‌రెడ్డి డివిజన్లలో కార్పొరేటర్లు, నాయకలతో కలిసి ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు.కార్యక్రమంలో మహేశ్, పోచయ్య, నాయకులు, డివిజన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.
- **మల్కాజిగిరి:** బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గెలుపు తథ్యమని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం వెస్ట్ వెంకటాపురం కాలనీ, సత్యమ్మకాలనీ, మల్లారెడ్డి కాలనీ, పెంటారెడ్డి నగర్ లలో ఇంటింటికి ప్రచారం చేస్తు ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కారుగుర్తుకు ఓటువేయాలని కార్పొరేటర్ ఓటర్లను కోరారు. కార్యక్రమంలో శ్రీనివాస్, వీణ, పోచయ్య, హరి, మహేశ్, మల్లేష్ గౌడ్, సిందు, విశాల్ పాల్గొన్నారు.
- **కాప్రా:** కాప్రాడివిజన్ సాయిబాబానగర్, న్యూ ఇందిరానగర్ కాలనీల్లో పార్టీ శ్రేణులు ఇంటింటికీ తిరిగి ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నవీన్‌గౌడ్, బద్రుద్దీన్, గిల్బర్ట్, వెకంటేష్, చందు, ఎండీ గౌస్,పాండు, వెంకటేశ్, ఇంద్రయ్య, సరోజ, పార్టీ నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు

మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న నేతలు

ప్రచారంలో భాగంగా నాగారంలో పాన్‌షాప్ యజమానికి కరపత్రం అందజేసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి

చెరువులో వ్యక్తి మృతదేహం లభ్యం

శామీర్‌పేట,ఏప్రిల్ 27: శామీర్‌పేట చెరువులో మృతదేహం లభ్యమైన సంఘటన శనివారం శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు... వెస్ట్ మారేడ్‌పల్లికి బత్తుల కుమార్(45) ఆటో నడుపుకుంటు జీవనం సాగిస్తున్నాడు. శనివారం మధ్యాహ్నం ఇంట్లో నుంచి వెళ్లిన కుమార్ తన భార్య మంజూలకు ఫోన్ చేసిన తను బొల్లారం చెరువు వద్ద ఉన్నానని చెరువులో దూకి చచ్చిపోతున్నానని చెప్పాడు. దీంతో ఆందోళన చెందిన బాధిత కుటుంబీకులు బొల్లారం చెరువు వద్ద వెతికి చూశారు. ఆచూకీ లభ్యం కాకపోవడంతో శామీర్‌పేట చెరువు వద్ద వెతికి చూడగా చెప్పులు, సెల్ ఫోన్ లభించాయి. పరిసర ప్రాంతాల్లో వెతుకుతుండడగా చెరవులో మృతదేహం లభ్యమయ్యింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

30న మండల సర్వసభ్య సమావేశం

ఘట్‌కేసర్: ఘట్‌కేసర్ మండల సర్వ సభ్య సమావేశం ఈనెల 30న నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి తెలిపారు. ఉదయం 11గంటలకు మండల కార్యాలయంలోని సమావేశపు మందిరంలో జరుగుతుందని పేర్కొన్నారు.అధికారులు,ప్రజా ప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

బీజేపీని ఓడించాలి

చర్లపల్లి, ఏప్రిల్ 27: అమలు కానీ హామీలు గుప్పించి అధికారంల్లోకి వచ్చిన బీజేపీని ఎన్నికల్లో ఓడించాలని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని చిన్న చర్లపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్‌రెడ్డి గెలుపు కోసం ఇంటింటికీ ఆమె ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు పోచయ్యగౌడ్, బాల్‌రెడ్డి, ప్రభుగౌడ్, శ్రీకాంత్‌యాదవ్, రాజుగౌడ్, క్రాంతి, భాను, పాండు, విజయ్, వినోద్, గోవిందర్‌రాజు, శ్రీనివాస్, గోపి, ప్రమ్‌కుమార్, వెంకట్‌రెడ్డి, రాజశేఖర్, నజీర్, నర్సిరెడ్డి, సదానంద్, శ్యామ్, రహమాన్, శివ, కరుణాకర్, గోవర్ధన్, పుష్పలతపాల్గొన్నారు.